# పోస్టల్ బ్యాలెట్లపై టీడీపీ కన్ను!

పలమనేరు నియోజకవర్గంలోని పోస్టల్ బ్యాలెట్లపై టీడీపీ నేతల కన్ను పడింది. ఓటుకు రూ.5వేల వరకూ పంపకాలు సాగించి, టీడీపీకి ఓటేసేలా వారితో ఒట్టు వేయించుకున్నట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారాన్ని కొందరు రిటైర్డ్ టీచర్లు, ప్రస్తుతం విధుల్లోని టీడీపీ సానుభూతిపరులైన టీచర్లు, టీడీపీకి చెందిన ముగ్గురు లీడర్లు చేస్తున్నట్టు సమాచారం. సమాజాన్ని జాగృతం చేయాల్సిన గురువులే తమ ఓటును అమ్ముకోవడం చూసి సామాన్య ఓటర్లు విస్తుబోతున్నారు.

- రంగంలో మూడు ప్రత్యేక బృందాలు
- ఓటుకు రూ.5వేల వరకూ పంపిణీ!
- మాట వినకుంటే వచ్చేది టీడీపీనేనంటూ బెదిరింపులు
- టీడీపీ గెలుపు కోసం రహస్యంగా పనిచేస్తున్న కొందరు గురువులు
- ఇదీ పలమనేరులో పోస్టల్ బ్యాలెట్ల వ్యాపారం



పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఇప్పటిదాకా ఫామ్–12ను అందజేసిన టీచర్లు 1800 మంది వరకూ ఉన్నారు. పోస్టల్ బ్యాలెట్ గడువును ఎన్నికల సంఘం ఈ నెలాఖరుదాకా పొడిగించిన నేపథ్యంలో ఈ సంఖ్య మరో 200 వరకూ పెరిగే అవకాశం ఉంది. ఉపాధ్యాయుల్లో అసంతృప్తిని పసికట్టిన ఇక్కడి టీడీపీ నాయకులు ఈ ఓట్లను మొత్తంగా కొల్లగొట్టేందుకు ముందుగానే స్కెచ్ వేశారు. ఈ ఓట్లను పొందేందుకు గతంలో ఇక్కడ ఎంఈఓ పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఓ కీలక వ్యక్తి, ఓ ఉద్యోగుల సంఘ నేత, మాజీమంత్రి పీఏ స్నేహితుడైన ఓ ప్రభుత్వ టీచర్ పక్కా వ్యూహరచన చేశారు. ఇప్పటికే ఉద్యోగ విరమణ చెందిన కొందరు ఉపాధ్యాయ సంఘ నేతలు, ప్రస్తుతం పనిచేస్తూ టీడీపీ అంటే వీరాభిమానం ఉన్న గురువులు, స్థానిక టీడీపీ నాయకులతో స్నేహంగా ఉండే టీచర్లను తమ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం.

**డబ్బు పుచ్చుకో..ఒట్టు వేసిపో..**

ఇప్పటికే ఫామ్–12 తీసుకున్న టీచర్లకు మే నెల 5న వారికి కేటాయించిన ఎన్నికల బూత్‌లలో పోస్టల్ బ్యాలెట్‌ను వేయాల్సి ఉంటుంది. ఫామ్ 12 ఇచ్చిన టీచర్ల జాబితాను టీడీపీ ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక బృందం ఇప్పటికే సేకరించి రహస్యంగా వారి ఇళ్లకు దేవుని ఫొటోపై ప్రమాణం చేసుకుని మరీ ఓటుకు రూ.5వేల దాకా ఇస్తున్నట్టు తెలుస్తోంది. నియోజకవర్గంలో ఓటు కలిగిన 1800మందితోపాటు వారి కుటుంబంలోని ఓట్లకు సైతం వెలకట్టి డబ్బు పంపిణీ చేస్తున్నట్టు తెలిసింది. ఈ లెక్కన ఇంటికి నాలుగు ఓట్లనుకున్నా 7,200 ఓట్లను కొల్లగొట్టేందుకు టీడీపీ ఈ రహస్య ఆపరేషన్ చేస్తోందని తెలిసింది. ఈ వ్యవహారంలో నియోజకవర్గంలోని కొందరు ఉపాధ్యాయ సంఘ నేతలు, కొందరు ఎంఈఓలు సైతం టీడీపీకి రహస్య సాయం చేస్తున్నారనే విమర్శలున్నాయి.

**కాంట్రాక్టు ఉద్యోగులు, అంగన్‌వాడీలకు గాలం**

ఎన్నికల విధులకు అంగన్‌వాడీలు, కాంట్రాక్టు ఉద్యోగులకు సైతం ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. దీంతో టీడీపీ స్పెషల్ టీములు వీరిని సైతం సంప్రదించి, వీరి పోస్టల్ బ్యాలెట్లను కొనేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం ఆయా సంఘాలకు సంబంధించిన అనుబంధ వామపక్ష నేతలతో మాట్లాడి, వారికి భారీ ప్యాకేజీలనిచ్చి, వారి ద్వారా వీరి ఓట్లను పొందేందుకు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఇక్కటి టీడీపీ అభ్యర్థి, మాజీమంత్రి అమర్‌కోసం పోస్టల్ బ్యాలెట్లను పూర్తిగా తమ వశం చేసుకునేందుకు పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తున్నారని ఉపాధ్యాయులే చర్చించుకుంటున్నారు. ఇది ఈ నోటా..ఆనోటా పాకి చర్చనీయాంశమవుతోంది.

**పోస్టల్ బ్యాలెట్లున్న వారికి విందులు**

పోస్టల్ బ్యాలెట్లు ఉన్న గురువులకు విందు రాజకీయాలకు సైతం టీడీపీ ప్రయత్నాలు చేస్తోంది. వీరిలో ఎవరిదో ఒకరి జన్మదినాన్ని తెలుసుకుని ఆ పార్టీకి టీచర్లను పిలిపించి, అదో పుట్టినరోజు కార్యక్రమంలా కలరింగ్ ఇచ్చి, విందులు పెట్టేందుకు సైతం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఈ దిశగా వారిని ప్రసన్నం చేసుకునే పనిలో టీడీపీ ప్రత్యేక బృందాలు గుట్టుగా పనిచేస్తున్నాయి. దీనిపై ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## క్లుప్తంగా

### గంగమ్మా! వైఎస్సార్ సీపీని దీవించమ్మా..



గంగమ్మను దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ నేతలు

బైరెడ్డిపల్లె: మండలంలోని పెద్దచల్లారగుంట సమీపంలోని కామిదొడ్డి గంగమ్మ జాతర శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామ పొలిమేరల్లో అమ్మవారి శిరస్సుకు ప్రత్యేక పూజలు చేసి గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఆదివారం ఉదయం ఆలయం వద్ద ప్రతిష్ఠించారు. గ్రామ చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి పీఎన్ నాగరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నేతలు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చేలా చేయి తల్లీ అని మొక్కారు.

### మండల టాపర్‌కు ఎమ్మెల్సీ సతీమణి సన్మానం



అఫ్సాన్‌ను అభినందిస్తున్న దుర్గ

రామకుప్పం: ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని బల్ల గ్రామానికి చెంది అఫ్సాన్ విజలాపురం ప్రభుత్వ పాఠశాలలో చదివి 600 మార్కులకుగాను 589 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. దీంతో వైఎస్సార్ సీపీ కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ ఆదివారం అఫ్సాన్ ఇంటికి వెళ్లి అభినందించి సన్మానించారు. అలాగే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అఫ్సాన్ ఉన్నత చదువులకు సహకారం అందజేస్తామని దుర్గ హామీనిచ్చారు. అఫ్సాన్ కుటుంబ సభ్యులు దుర్గకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ్ పాల్గొన్నారు.

### పంటలపై ఏనుగుల దాడి



ఏనుగులు విరిచేసిన మామిడి చెట్లను చూపుతున్న రైతు

పెద్దపంజాణి: మండలంలో పంటలపై ఏనుగుల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొంతకాలంగా పెద్దకాప్పల్లె పంచాయతీలోని అటవీ సరిహద్దు గ్రామాలైన తిప్పిరెడ్డిపల్లె, కొత్తబూరగపల్లె, పెనుగొలకల, ముదిరెడ్డిపల్లె, పెద్దకాప్పల్లె, ఆకులవారిపల్లె, జిట్టంవారిపల్లె, గౌరీనగర్ రైతుల పంటలను నాశనం చేస్తున్నాయి. శనివారం రాత్రి కీలపట్ల ఫారెస్ట్ బీట్ నుంచి వచ్చిన ఏనుగులు ముదిరెడ్డిపల్లె రైతు ల పంటలకు నష్టం కలిగించాయి. ఆదివారం ఉదయం ఇది వెలుగులోకి వచ్చింది. యాభైవేల రూపాయల పంట నష్టపోయినట్లు బాధి త రైతులు టీజీ సుబ్రమణ్యం, నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఏనుగుల దాడుల్లో దెబ్బతిన్న మామిడి, ఇతర పంటలను రాయలపేట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవికుమార్ పరిశీలించారు. వివరాలను ఉన్నతాధికారులకు పంపి నష్ట పరిహారం మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్సైలు

శాంతిపురం: కుప్పం–పలమనేరు జాతీయ రహదారిలోని గుండిశెట్టిపల్లె వద్ద ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. రూరల్ సీఐ ఈశ్వర్‌రెడ్డి, రాళ్లబూదుగూరు ఎస్ఐ సుమన్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా వాహనాలు బయలుదేరిన చోటు, చేరాల్సిన గమ్యం, ప్రయాణికుల వివరాలను ఆరా తీశారు. ఒడీషా నుంచి రెండు వాహనాలలో మహిళలు రావడంతో వారిని ఆపి ప్రశ్నించారు. తమిళనాడులోని స్పిన్నింగ్ మిల్‌లో పనిచేయడానికి వెళ్తున్నట్టు వారు ఆధారాలు చూపడంతో అక్కడి పోలీసులతో మాట్లాడిన అనంతరం వారిని పంపివేశారు. సాధారణ భద్రతా చర్యల్లో భాగంగా వాహనాల తనిఖీ చేస్తున్నట్టు పోలీసులు చెప్పారు.

## గంగమ్మా.. కరుణించమ్మా..

కుప్పం: స్థానిక కొత్తపేటలోని శ్రీ ప్రసన్న పెద్దపల్లె గంగమ్మ జాతర సందర్భంగా ఆదివారం భక్తులు పొంగళ్లు పెట్టారు. 15 రోజులుగా ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి అగ్నిగుండ ప్రవేశం, పుష్పపల్లకి, బాణువేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి అమ్మవారి పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించారు. పిండి దీపాలు వెలిగించారు. దేవాలయం ప్రాంగణం ఎదుట మొక్కులు చెల్లించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసింది.



ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెడుతున్న మహిళలు

## జీవిత సత్యాన్ని చూపేదే 'అనితరుడు'

- ప్రముఖ సాహిత్య విమర్శకులు చలపతిరావు

పలమనేరు: మనిషి తత్వాన్ని, జీవిత సత్యాన్ని చూపేదే మువ్వా కవిత్వమని ప్రముఖ సాహిత్య విమర్శకులు చలపతిరావు పేర్కొన్నారు. మువ్వా శ్రీనివాసరావు రచించిన అనితరుడు పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం పట్టణ సమీపంలోని కళామందిరంలో జొన్నవిత్తుల శ్రీరామచంద్ర మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మువ్వా రచనల్లో మనిషిలో దాక్కున్న అంతర్లీనమైన మనిషి బైటపడేలా ఉంటుందన్నారు. సహజత్వానికి దగ్గరగా మన కళ్లముందు కనిపించే దృశ్యాలను తన రచనలో కథావస్తువుగా స్వీకరించారని విశ్లేషించారు. అనంతరం పుస్తక రచయితను ఘనంగా సన్మానించారు



శ్రీనివాసరావును సన్మానిస్తున్న కవులు, రచయితలు

కార్యక్రమంలో పలమనేరు బాలాజీ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు, ప్రముఖ కవులు కుమారస్వామి రెడ్డి, ఇందుమౌళి, వినోద్, యుగంధర్, గిరిధర్‌మూర్తి, కృష్ణవేణి, దేవేంద్ర, తులసీనాథం నాయుడు, సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

## చిరుతపులీ లేదు..కూనలూ లేవు!

గుడిపాల: చిరుతపులి, కూనలు మూడు ఉన్నాయంటూ వాట్సాప్, సోషల్ మీడియా గ్రూపుల్లో రావడంతో ఆదివారం మండలంలోని కనకనేరి అటవీ ప్రాంతంలో చిత్తూరు ఈస్ట్ రేంజ్ ఆఫీసర్ థామస్ ఆధ్వర్యంలో అటవీ ప్రాంతాన్ని గాలించారు. ఎక్కడా చిరుత పులులు లేవని నిర్ధారించారు. ఈ వీడియో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బాల్కట్ అటవీ ప్రాంతానికి సంబంధించిందని నిర్ధారించారు.

## టీడీపీ, జనసేన తీరు తగదు

- రాజీనామా చేసిన వలంటీర్ల వ్యాఖ్య



రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

పెద్దపంజాణి: తెలుగుదేశం, జనసేన పార్టీ అధినేతల తీరు మారాలని, వలంటీర్లపై దురభిప్రాయంతో ఉండటం సరికాదని రాయలపేట సచివాలయ పరిధిలోని వలంటీర్లు ఖండించారు. వలంటీర్లపై ఆ నేతలు ఉద్దేశపూర్వకంగా అభాండాలు మోపడం, సేవలను కించపరుస్తూ మాట్లాడటాన్ని జీర్ణించుకోలేక తామంతా ఆదివారం రాజీనామా చేసినట్టు 16 మంది వలంటీర్లు చెప్పారు. కులమతాలు, పార్టీలు, వర్గాలకతీతంగా తాము ప్రజలకు సేవలు అందించామని, అయితే వలంటీర్లను వారు ఎంతగా తూలనాడాలో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. తమకీ గుర్తింపు రావడానికి కారణమైన జగనన్న, వైఎస్సార్ సీపీ విజయానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## బైక్‌ను ఢీకొన్న ఆటో

- భర్త మృతి.. భార్యకు గాయాలు

గంగవరం : మండలంలోని కంచిరెడ్డిపల్లె వద్ద ఆదివారం బైక్‌ను ఆటో ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. వివరాలు.. పెద్దపంజాణి మండలం నిడిగుంట గ్రామానికి చెందిన జీవరత్నం(43) మేస్త్రీగా పనిచేస్తున్నాడు. తన భార్య సుజాత(39)తో కలిసి ద్విచక్రవాహనంపై ఇంటి సరుకులు కొనుగోలు చేసేందుకు పలమనేరుకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కంచిరెడ్డిపల్లె బస్టాప్ వద్ద ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో జీవరత్నం అక్కడికక్కడే మరణించాడు. సుజాత తీవ్రంగా గాయపడింది. స్థానికుల సమాచారం తో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సుజాతను చికిత్స నిమిత్తం పలమనేరు ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం కుప్పం పీఈఎస్‌కు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చిన్నగోవింద్ తెలిపారు.

## పులివెందుల తరహాలో అభివృద్ధి చేస్తా



కరపత్రం ఇచ్చి ఓటర్లకు నమస్కరిస్తున్న భరత్ దంపతులు

- 14 ఏళ్లు సీఎంగా ఉన్నా పరిశ్రమల ఏర్పాటులో బాబు అట్టర్‌ఫ్లాప్
- పొరుగు రాష్ట్రాల్లో చూస్తే సీఎం నియోజకవర్గాల అభివృద్ధి తీరే వేరు
- ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. కుప్పంను అభివృద్ధికి చిరునామాగా చేస్తా
- వలసలకు చెక్ పెడతాం.. ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్

కుప్పం రూరల్: మే 13న జరిగే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే కుప్పం నియోజక వర్గాన్ని పులివెందుల తరహాలో అభివృద్ధి చేస్తానని కుప్పం వైఎస్సార్ సీపీ అభ్యర్థి భరత్ స్పష్టం చేశారు. ఆదివారం కుప్పం మండలంలోని పెద్దబంగారునత్తం, బీసీ కాలనీ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను వివరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలతో అభ్యర్థించారు. భరత్ మాట్లాడుతూ, 35 ఏళ్లుగా చంద్రబాబును గెలిపిస్తున్నా, కుప్పంలో అభివృద్ధి మాత్రం ఆ స్థాయిలో జరగలేదన్నారు. పక్క రాష్ట్రాల్లో చూస్తే ఒకసారి ముఖ్యమంత్రి అయితేనే వారి నియోజక వర్గాలను అన్ని రంగాల్లో ముందుండేలా అభివృద్ధి చేస్తున్నారని, చంద్రబాబు మూడుసార్లు 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా పనిచేసినా ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ పరిశ్రమను కూడా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. నిత్యం వేలాది మంది యువకులు బెంగళూరు, చెన్నై నగరాలకు ఉపాధి కోసం వెళ్తుంటే గుండె తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తనను గెలిపిస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో చర్చించి కుప్పానికి పరిశ్రమలు వచ్చే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధికి కుప్పం కేరాఫ్ అడ్రస్‌గా చేస్తామన్నారు. ప్రచారంలో భరత్‌తో పాటు ఆయన సతీమణి దుర్గా పద్మిని, తమ్ముడు శరత్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వనిత, జెడ్పీటీసీ శరవణ, నాయకులు శీను, వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారంలో దుర్గ, భరత్ తమ్ముడు శరత్

## టీడీపీ నాయకుడి ఉచ్చుకు దుప్పి బలి





టీడీపీ నాయకుడి ఉచ్చుకు బలైన దుప్పి, ఈడ్చుకెళ్లినప్పుడు దుప్పి కళేబరం నుంచి రాలిన చర్మం

- కళేబరాన్ని పక్కనే ఉన్న మరొకరి చేనులోకి లాక్కెళ్లి పడేసిన వైనం
- విచారణ చేస్తున్న అటవీ అధికారులు

కుప్పం రూరల్ : టీడీపీ నాయకుల దాడులకు ఎదుటి పార్టీ నాయకులు, కార్యకర్తలే కాకుండా వన్యప్రాణులు కూడా బలవుతున్నాయి. ఆదివారం వెలుగులోకి వచ్చిన ఉదంతం ఇందుకు అద్దం పడుతోంది . సేకరించిన వివరాల మేరకు.. కుప్పం మండలం, కంగుందికి చెందిన ఓ టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి తన చేనులో జొన్న పంట సాగు చేశాడు. రాత్రి పూట వన్యప్రాణులు వస్తుండడంతో శనివారం ఉచ్చులు వేశాడు. ఎంతసేపటికీ వన్యప్రాణులు రాకపోవడంతో ఇంటికి వచ్చేశాడు. తీరా ఆదివారం ఉదయం వెళ్లి చూసేసరికి ఉచ్చులో చిక్కుకుని దుప్పి మృతి చెంది ఉండటం గుర్తించి, తన స్నేహితుల్లో ఒకరిని తీసుకెళ్లి చూపించినట్టు తెలిసింది. దుప్పి ఏ అర్ధరాత్రో మృతి చెంది, ఉబ్బిపోయి, దుర్వాసన వస్తుండడంతో ఇది తినేందుకు పనికి రాదని నిర్ణయించుకున్న ఆ టీడీపీ నాయకుడు దుప్పి కళేబరాన్నిపక్కనే బీడుగా ఉన్న ఊసాలప్ప చేనులోకి లాక్కెళ్లి పడేసినట్లు చేనులో రక్తపు చారికలు, లాక్కెళ్లిన దారిలో దుప్పి చర్మం రోమాలతో ఊడి అక్కడక్కడా పడి ఉండటం తేటతెల్లం చేస్తున్నాయి. దీనిని పరిశీలిస్తే..ఊసాలప్పను బలిపశువు చేయడానికే ఇలా చేసినట్లు బోధపడుతోంది. సమాచారం తెలుసుకున్న అటవీ అధికారులు ఆదివారం రాత్రి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. దర్యాప్తు చేస్తున్నారు.

## భగవద్గీతపై ప్రచారం

గుడుపల్లె: మండలంలోని బండశెట్టిపల్లె, గోకర్లపల్లె గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఆదివారం ప్రబోధ సేవా సమితి కమిటీ అధ్యక్షులు క్రిష్ణ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత గ్రంథాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఆత్మ, జీవాత్మ, పరమాత్మల గురించి, త్రైత సిద్ధాంతం గురించి వివరించారు. కార్యక్రమంలో చరణ్, క్రిష్ణప్ప, చందు, పురుషోత్తం, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



# ఫ్యాన్ ప్రభంజనం తథ్యం

- ఎన్నికల ప్రచారంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, డీసీసీబీ చైర్‌పర్సన్ రెడ్డెమ్మ



వి.కోట: కరపత్ర ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



పుంగనూరు రహదారిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్మన్, డీసీసీబీ చైర్‌పర్సన్ రెడ్డెమ్మ

బైరెడ్డిపల్లె: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఫ్యాన్ ప్రభంజనం తథ్యమని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ జోస్యం చెప్పారు. ఆదివారం బైరెడ్డిపల్లెలో జోరు గా ఎన్నికల ప్రచారం చేశారు. పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వెంకటేగౌడ, ఎంపీ అభ్యర్థి ఎన్.రెడ్డెప్పలకు ఓట్లు వేసి గెలిపించాలని కరపత్రాలతో అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ, ఆచరణ సాధ్యం కాని హామీలతో చంద్రబాబునాయుడు ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని, ఈసారి బాబు ఎన్ని చెప్పినా ఓటర్లు నమ్మే పరిస్థితి లేదన్నారు. 2014 ఎన్నికల ముందు డ్వాక్రా రుణమాఫీ పేరిట టోకరా వేశారని, 2019 ఎన్నికలకు ముందు పసుపు–కుంకుమ పేరుతో మరో డ్రామా ఆడారని, ఇప్పుడేమో సూపర్‌సిక్స్ అంటూ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా అని, సీఎం జగనన్న చెప్పిందే చేస్తారని, చేసేదే చెబుతారని మేనిఫెస్టోతో మరోసారి స్పష్టం చేశారని చెప్పారు. ఆయన మేనిఫెస్టోలో ప్రకటించినవన్నీ ఆచరణలో నెరవేరుస్తారన్నారు. అర్హత కలిగిన పేదలందరికీ జగన్ ప్రభుత్వంలోనే లబ్ధి చేకూరిందని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఓటమి భయంతో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్ల దాడి చేయించారన్నారని, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వైఎస్సార్‌సీపీ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డె ప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, మండల కన్వీనర్ కార్తిక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, వైస్ ఎంపీపీలు నారాయణ స్వామి, రూప, సర్పంచులు వెంకటేష్, నారాయణ రెడ్డి, రమణారెడ్డి, రాజప్ప, బాలక్రిష్ణగౌడు, రవికుమార్, రూప, దేవేంద్రరెడ్డి, ఎంపీటీసీలు ప్రభావతి, నాగరాజు, ధనలక్ష్మి, భాస్కర్ మొదలి, సుజాత, వినాయకం, వైఎస్సార్‌సీపీ నేతలు తబ్రాజ్‌బాషా, షాకీర్, ఫైజుల్లా, నాగరాజు, నాగభూషణంరెడ్డి, జయకుమార్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, మంజునాథ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్సార్‌సీపీ అఖండ విజయం ఖాయం**

వి.కోట: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ పేర్కొన్నారు. ఆదివారం ఆమె మండలంలోని నెరిన్నపల్లె పంచాయతీలోని మిట్టూరు, రామాపురం, పైపల్లె, దయ్యాలపల్లె, చొడేపల్లె, నీలందాసార్లపల్లెలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వెంకటేగౌడ, ఎంపీగా అభ్యర్థి రెడ్డెప్పను మరోసారి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు టీడీపీ పాలన ఎలా ఉందో, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఎలా ఉందో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలతో బేరీజు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక మౌలిక వసతుల కల్పించిందని, ఐదేళ్ల పాలనలో ప్రజాప్రతినిధులు పలుమార్లు గ్రామాలకే వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. టీడీపీ పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం చేయలేదని, మరోసారి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు.

**ప్రచారంలో జెడ్పీ చైర్మన్**

ఆదివారం నెర్నిపల్లె పంచాయతీలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాల అభివృద్ధికి అనుగుణంగా ఉండేలా జగనన్న ప్రకటించారని, గతంలో తన తండ్రి రాజశేఖరరెడ్డి లాగే ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చుతారనే నమ్మకం ప్రజలకు ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు దంపతులు, వైస్ ఎంపీపీ తమీమ్, నాయకులు ప్రకాష్, మూర్తి, నరేంద్ర, బర్కత్, రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెద్దపంజాణి మండలంలో..**

పెద్దపంజాణి: దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా మన రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని సుద్దగుండ్లపల్లె, మారప్పల్లెలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ ఓబుల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జీడీబాబు, సర్పంచ్ సగేష్‌రెడ్డి, నాయుని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**గంగవరం మండలంలో..**

గంగవరం: మండలంలోని అన్ని పంచాయతీల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో రెడ్డెప్ప, వెంకటేగౌడలను గెలిపించాలని కోరారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వి.కోట: వైఎస్సార్‌సీపీని గెలిపించాలని అభ్యర్థిస్తున్న పావనిగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



పెద్దపంజాణి: సుద్దగుండ్లపల్లె ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గంగవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

## క్లుప్తంగా

### గుడికి విరాళం



విరాళం అందజేస్తున్న గోపీనాథ్‌రెడ్డి

**పులిచెర్ల(కల్లూరు):** మండలంలోని రేణుమాకులపల్లె పంచాయతీ బండకాడ వడ్డిపల్లెలోని ఆలయానికి 106 రామిరెడ్డిగారిపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత గోపీనాథ్‌రెడ్డి రూ.20,116 విరాళంగా అందజేశారు. నేతలు రెడ్డీశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్‌బాషా, వైస్ ఎంపీపీ రాజీ ప్రసాద్, భాస్కరరెడ్డి, సర్పంచ్ వెంకటేష్, పృథ్వీరాజ్, సురేష్, రాజన్న పాల్గొన్నారు.

### ముమ్మరంగా వాహనాల తనిఖీ

**శాంతిపురం:** కుప్పం-పలమనేరు జాతీయ రహదారిలోని గుండిశెట్టిపల్లె వద్ద ఆదివారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. రూరల్ సీఐ ఈశ్వర్‌రెడ్డి, రాళ్లబూదుగూరు ఎస్‌ఐ సుమన్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా వాహనాలు బయలుదేరిన చోటు, చేరాల్సిన గమ్యం, ప్రయాణికుల వివరాలను ఆరా తీశారు. ఒడిశా నుంచి రెండు వాహనాలలో మహిళలు రావడంతో వారిని ఆపి ప్రశ్నించారు. తమిళనాడులోని స్పిన్నింగ్ మిల్‌లో పనిచేయడానికి వెళ్తున్నట్టు వారు ఆధారాలు చూపడంతో అక్కడి పోలీసులతో మాట్లాడిన అనంతరం వారిని పంపించేశారు. సాధారణ భద్రతా చర్యల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్నట్టు పోలీసులు చెప్పారు.

### కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



నిందితుడి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

**పుంగనూరు :** కర్ణాటక మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ రాఘవరెడ్డి తెలిపారు. వివరాలు.. ఆదివారం మార్లపల్లె చెక్‌పోస్టు వద్ద ఏఎస్‌ఐ నరసింహులు విధి నిర్వహణలో ఉండగా పట్టణంలోని ఎన్‌ఎస్ పేటకు చెందిన అబ్రార్ అనే యువకుడు సుమారు రూ.10 వేల విలువ చేసే టెట్రా ప్యాకెట్లను తీసుకువస్తూ పట్టుబడినట్లు వెల్లడించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

### కాణిపాకంలో భక్తుల రద్దీ

**కాణిపాకం:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. వేసవి సెలవులు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే ఆలయంలో పూజలు ప్రారంభం కాగా భక్తులు కిటకిటలాడారు. ఎండను సైతం లెక్కచేయకుండా స్వామి దర్శన కోసం భారీగా క్యూకట్టారు. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనభాగ్యం కల్పించారు.

# మోసం చేయడమే బాబు నైజం



ఓటర్లను అభ్యర్థిస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్



సునీల్‌కుమార్‌కు హారతులు ఇస్తున్న మహిళలు

- చంద్రబాబు పాలనంతా అవినీతి, అక్రమాలే
- ఎన్ని హామీలిచ్చినా ప్రజలు నమ్మరు

– ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

**ఐరాల:** చంద్రబాబు పాలనంతా అవినీతి, అక్రమాలే, అధికారం కోసం మోసపూరిత హామీలు గుప్పించడం, అధికారంలోకి రాగానే వాటిని విస్మరించి ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమని పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పుల్లయ్యగారిపల్లె ఎస్టీ, ఎస్సీ కాలనీ, చంద్రయ్యగారిపల్లె, నాంపల్లె, ఇరువారంపల్లె మాదిగవాడలు, ఎస్సీ కాలనీలు, తెల్లగుండ్లపల్లె ఎస్సీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, కలికిరిపల్లె ఎస్సీ కాలనీల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన విశ్వసనీయత కలిగిన నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గతంలో చంద్రబాబు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోను విస్మరించిన విషయం గుర్తించాలన్నారు. జగనన్న అమలు సాధ్యమైన వాటినే మేనిఫెస్టోలో ప్రకటించారని చెప్పారు. గత ఐదేళ్లలో జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ చేకూరిన లబ్ధిని గుర్తించి పెద్ద మనసుతో ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ మోహన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజనల్ చైర్‌పర్సన్ శైలజా చరణ్‌రెడ్డి, జెడ్పీటీసీ సుచిత్ర, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దేవేంద్రరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ హారూన్, నేతలు రమాదేవి, చిన్నారెడ్డి, రవిచంద్రారెడ్డి, ధనంజయ, ప్రసాద్, సురేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేంద్రయాదవ్, రాజేష్‌రెడ్డి, ఫజులు, రామచంద్ర, దొరబాబు, రవిరెడ్డి, టేరిన్‌రెడ్డి, హాఫీష్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

### నేడు మైనగుండ్లపల్లెలో సునీల్‌కుమార్ ప్రచారం

**తవణంపల్లె:** మండలంలోని మైనగుండ్లపల్లె, తవణంపల్లె పంచాయతీల్లో పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని తవణంపల్లె మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటలకు మైనగుండ్లపల్లె పంచాయతీల్లో ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా సాయంత్రం 5 గంటల నుంచి తవణంపల్లె పంచాయతీలోని కక్కటమిట్ట, జోగివారిపల్లె, కొండ కిందకనికాపురం గ్రామాల్లో ప్రచారం చేస్తామని వివరించారు. ప్రచారంలో మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంస్థ ప్రతినిధులు, యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### కల్లూరులో ప్రచారం

**బంగారుపాళెం:** వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా సోమవారం కల్లూరుపల్లె, తంబుగానిపల్లె పంచాయతీలలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. కల్లూరుపల్లెలో ఉదయం 6.30 గంటలకు, సాయంత్రం 5 గంటలకు తంబుగానిపల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి



కుర్మాయిపల్లెలో ప్రచారం చేస్తున్న నేతలు

**బంగారుపాళెం:** సంక్షేమం, అభివృద్ధి పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని వైఎస్సార్‌సీపీ నేతలు ఆదివారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని కూర్మాయిపల్లె, దళితవాడ, కుమ్మరపల్లె, రోళ్లవారిపల్లె గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు.

పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సాయంత్రం చిల్లగుండ్లపల్లె పంచాయతీలో నిర్వహించాల్సిన ప్రచారం అనివార్య కారణంగా వాయిదా వేసినట్లు మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, మండల పరిశీలకులు గాంధీబాబు, మధుకుమార్, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్, డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, ఈడిగ, సాంస్కృతిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు ఎల్లప్ప, హిమబిందు, రైతు విభాగం కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శరత్‌రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డెప్ప, నేతలు రఘుపతిరాజు, ఆనందరెడ్డి, నాగరాజ, పాలాక్షిరెడ్డి, జగదీష్, శైలేష్, ముబారక్, బాబురెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగవద్గీతపై ప్రచారం

**గుడుపల్లె:** మండలంలోని బండశెట్టిపల్లె, గోకర్లపల్లె గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఆదివారం ప్రభోద సేవా సమితి కమిటీ అధ్యక్షుడు క్రిష్ణ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత గ్రంథాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఆత్మ, జీవాత్మ, పరమాత్మల గురించి, త్రైత సిద్ధాంతం గురించి వివరించారు. కార్యక్రమంలో చరణ్, క్రిష్ణప్ప, చందు, పురుషోత్తం, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



గోకర్లపల్లెలో ప్రచారం చేస్తున్న త్రైత సిద్ధాంత కమిటీ సభ్యులు

## జీవిత సత్యాన్ని చూపేదే 'అనితరుడు'



ముువ్వా శ్రీనివాసరావును సన్మానిస్తున్న కవులు, రచయితలు

–ప్రముఖ సాహిత్య విమర్శకులు చలపతిరావు

**పలమనేరు:** మనిషి తత్వాన్ని, జీవిత సత్యాన్ని చూపేదే మువ్వా కవిత్వమని ప్రముఖ సాహిత్య విమర్శకులు చలపతిరావు పేర్కొన్నారు. మువ్వా శ్రీనివాసరావు రచించిన అనితరుడు పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం పట్టణ సమీపంలోని కళామందిరంలో జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మువ్వా రచనల్లో మనిషిలో దాక్కున్న అంతర్లీనమైన మనిషి బైటపడేలా ఉంటుందన్నారు. సహజత్వానికి దగ్గరగా మన కళ్ల ముందు కనిపించే దృశ్యాలను తన రచనలో కథావస్తువుగా స్వీకరించారని విశ్లేషించారు. అనంతరం పుస్తక రచయితను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పలమనేరు బాలాజి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పళ్లిపట్టు నాగరాజు, ప్రముఖ కవులు కుమారస్వామి రెడ్డి, ఇందుమౌళి, వినోద్, యుగంధర్, గిరిధర్‌మూర్తి, కృష్ణవేణి, దేవేంద్ర, తులసీనాథంనాయుడు, సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

## గంగమ్మా..కరుణించమ్మా

**కుప్పం:** స్థానిక కొత్తపేటలోని శ్రీ ప్రసన్న పెద్దపల్లె గంగమ్మ జాతర సందర్భంగా ఆదివారం భక్తులు పొంగళ్లు పెట్టారు. 15 రోజులుగా ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి అగ్నిగుండ ప్రవేశం పుష్పపల్లకి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి అమ్మవారికి పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించారు. పిండి దీపాలు వెలిగించారు. దేవాలయం ప్రాంగణం ఎదుట మొక్కులు చెల్లించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసింది.



పొంగళ్లు పెడుతున్న మహిళలు

## పంటలపై ఏనుగుల దాడి

**పెద్దపంజాణి:** మండలంలో పంటలపై ఏనుగుల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొంతకాలంగా పెద్దకాప్పల్లె పంచాయతీలోని అటవీ సరిహద్దు గ్రామాలైన తిప్పిరెడ్డిపల్లె, కొత్తబూరగపల్లె, పెనుగొలకల, ముదిరెడ్డిపల్లె, పెద్దకాప్పల్లె, ఆకులవారిపల్లె, జిట్టంవారిపల్లె, గౌరీనగర్ రైతుల పంటలను నాశనం చేస్తున్నాయి. శనివారం రాత్రి కీలపట్ల ఫారెస్ట్ బీట్ నుంచి వచ్చిన ఏనుగులు ముదిరెడ్డిపల్లె రైతుల పంటలకు తీవ్రంగా నష్టం కలిగించాయి. ఆదివారం ఉదయం ఇది వెలుగులోకి వచ్చింది. యాభైవేల రూపాయల పంట నష్టపోయినట్లు బాధిత రైతులు టీజీ సుబ్రమణ్యం, నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఏనుగుల దాడుల్లో దెబ్బతిన్న మామిడి, ఇతర పంటలను రాయలపేట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవికుమార్ పరిశీలించారు. వివరాలను ఉన్నతాధికారులకు పంపి నష్టపరిహారం మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.



# తండ్రీకొడుకుల గెలుపు కోసం ప్రచారం



సదుం: ప్రచారం నిర్వహిస్తున్న ఇందిరమ్మ



రొంపిచెర్లలో ప్రచారం చేస్తున్న నేతలు

**పుంగనూరు:** మే 13న జరగనున్న ఎన్నికల్లో జనరంజకపాలన సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే ఓటేయాలని ఆపార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పీఆర్ఆర్ వారియర్స్ డాక్టర్లు శివ, శరణ్ కోరారు. ఆదివారం పట్టణంలో ఇంటింటా ప్రచారం చేశారు. కౌన్సిలర్ అర్షద్‌అలీ, వైఎస్సార్ మజ్దూర్ ఆర్టీసీ అధ్యక్షుడు జయరామిరెడ్డి, మక్కా కమిటీ డైరెక్టర్ ఖాదర్, కౌన్సిలర్ పూలత్యాగరాజు, సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్, కౌన్సిలర్ నయీంతాజ్, మైనార్టీ సెల్ కార్యదర్శి ఇంతియాజ్‌ఖాన్, రహమత్‌నగర్‌లో పట్టణ మైనారిటీ సెల్ కార్యదర్శి మహబూబ్‌బాషా, కౌన్సిలర్లు నటరాజ, మమత, నేత లక్ష్మణరాజు, కాపు సంఘ నేత ఎస్వీటీ సోమశేఖర్, భారత్ టైలర్లు ఖాసీమ్, నరసింహులు, సూరి వెంకట్రమణాచారి, నాన బాలగణేష్, శ్రీనివాసులు, రెడ్డెప్ప, పీఎల్ శ్రీధర్, మహేంద్రరావు, ఆర్‌కే.రామకృష్ణ, గోపాలకృష్ణ పార్టీ పాల్గొన్నారు.

**సదుంలో..**

**సదుం:** బూరగమంద పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జున పాల్గొన్నారు.

**రొంపిచెర్లలో..**

**రొంపిచెర్ల:** రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ నేతలు రొంపిచెర్ల, మోటుమల్లెల గ్రామాల్లో ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. పుంగనూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, నీలూఫర్, చెంచురెడ్డి, విజయశేఖర్, శ్రీనాథనాయుడు, రాజారెడ్డి, వెంకటరత్నం, ప్రశాంత్‌రెడ్డి, సుబ్బన్న, గురునాథనాయుడు, కరీముల్లా, నాగిశెట్టి రెడ్డెన్న, మల్లికార్జున రెడ్డి, చిన్న నాగరాజ, అలీంఖాన్, సీరాజ్‌వున్నీషా, చిన్ననాగరాజ, లక్ష్మయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

**పులిచెర్లలో..**

**పులిచెర్ల(కల్లూరు):** వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం రెడ్డివారిపల్లె పంచాయతీలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ సులోచన, నేతలు చెంచురెడ్డి, ఆనందరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, ఖాదర్‌వల్లీ, అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

**చౌడేపల్లెలో..**

**చౌడేపల్లె:** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని నేతలు చౌడేపల్లెలో ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, మాజీ ఎంపీపీ రెడ్డిప్రకాష్, బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్‌నారాయణ, సర్పంచ్ వరుణ్ భరత్, శాణాధర్ నాగరాజ, మిద్దింటి కిషోర్ బాబు, రవిచంద్రారెడ్డి, అండేరాజన్న, చిత్తూరు రాధాకృష్ణ, మంజునాథ్, రూపారేఖ, కల్యాణ్‌భరత్, రాంకీ, హరీష్, పవన్, భాస్కర్, మురళీ పాల్గొన్నారు.



పుంగనూరులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ పూలత్యాగరాజు



పుంగనూరులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ అర్షద్‌అలీ, జయరామిరెడ్డి



ముప్పిరెడ్డిగారిపల్లెలో ప్రచారం చేస్తున్న నేతలు



మోటుమల్లెలలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ



చౌడేపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న దామోదరరాజు



పుంగనూరులో ఫక్రుద్దీన్‌షరీఫ్, నయీంతాజ్



పుంగనూరులో మహబూబ్‌బాషా ప్రచారం